## మీకు తెలుసా?

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రదర్శన ఇచ్చిన మొదటి భారతీయ సంగీతకళాకారిణి ఎంఎస్ సుబ్బులక్ష్మి. అంతేకాదు, రామన్ మెగసెసే అవార్డు అందుకున్న మొదటి భారతీయ సంగీత విద్వాంసురాలు కూడా ఆమే.



# వసుంధర

vasundhara@eenadu.net

ఐటీ అంటూ యువతంతా సాంకేతికత దిశగానే పరుగులు తీస్తోంది అనుకునేవారికి ఈ అమ్మాయిలను చూపాలి. సాగుపై ఇష్టాన్ని పెంచుకోవడమే కాదు... అగ్రస్థానంలో నిలిచి 'స్వర్ణ' పతకాలూ అందుకున్నారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవడమే కాదు... వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సాగుతున్నారు.

# వ్యవసాయ విద్యలో 'బంగారు' తల్లులు

హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్)... దీన్ని వ్యవసాయ వాణిజ్య నిర్వహణలో 'ఐఎస్‌బీ'తో పోలుస్తుంటారు. వ్యవసాయ రంగంలో వ్యాపారవేత్తలు, నిపుణులను తీర్చిదిద్దడానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం-ఏబీఎం) కోర్సు నిర్వహిస్తోంది. రెండేళ్ల ఈ కోర్సుకు జాతీయస్థాయిలో పోటీ ఉంటుంది. ఏటా 65 మందికే అవకాశం కల్పిస్తారు. అంటే పోటీ ఎంతగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ దీనిలో సగానికిపైగా అమ్మాయిలే! నార్మ్‌లో తాజాగా 2021 నుంచి 2023 వరకు మూడు బ్యాచ్‌లకు స్నాతకోత్సవం నిర్వహించింది. మూడింటా బంగారు పతకాలు సాధించారీ అమ్మాయిలు...

### అలా రాష్ట్రాన్ని మార్చాలనీ

**అలన రఫీ (2021–23)**



మాది కేరళలోని త్రిసూర్. బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేశాక మా సీనియర్ 'నార్మ్'లో ప్రవేశం పొంది, మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించారని విన్నా. తన సలహాతో నేనూ ప్రయత్నించా. బంగారు పతకం సాధించడమే కాదు, ప్రాంగణ నియామకాల్లో ఎర్నాకులంలోని ఫెడరల్ బ్యాంక్‌లో రిలేషన్స్ మేనేజర్‌గా కూడా ఎంపికయ్యా. విద్యావంతుల రాష్ట్రంగా పేరొందిన కేరళను వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది నా కోరిక. ఏదాది ఉద్యోగం చేశాక పూర్తిగా వ్యవసాయ రంగంపైనే దృష్టిపెడదామన్నది నా ఆలోచన. మా తాతలంతా వ్యవసాయం చేసేవారు. వాళ్ల నుంచే నాకూ ఈ ఆసక్తి ఏర్పడింది. రెండేళ్ల కోర్సులో ఎంతో నేర్చుకున్నా. దాన్ని మా రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ఉపయోగిస్తా.

### వాణిజ్యవేత్తగా ఎదగాలని


**సీరం సుప్రియ (2023–25)**



మాది విజయవాడ. నాన్న చిరుద్యోగి, అమ్మ గృహిణి. నేను ఉద్యాన కోర్సులో డిగ్రీ అనంతరం వ్యవసాయ వాణిజ్యవేత్తగా ఎదగాలి అనుకున్నా. దీనిలో ఓనమాలు నేర్చుకోవడానికి 'నార్మ్'లో చేరా. సీటు వచ్చినా ఫీజు సమస్యగా మారింది. నా ఆసక్తి గమనించిన అమ్మానాన్నలు విద్యారుణం తీసుకొని మరీ నన్ను చదివించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని కష్టపడి చదివా. నా కల నెరవేర్చుకునేందుకు కృషి చేశా. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో పారిశ్రామిక, వ్యాపార అంశాలను అధ్యయనం చేశా. పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు దోహదపడే విషయాలను నేర్చుకున్నా. బంగారు పతకం గెలవడం చాలా ఆనందంగా ఉంది. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాన్నీ సాధించా. ఉద్యోగానుభవం సాధించాక సొంతంగా పరిశ్రమ స్థాపించాలి అనుకుంటున్నా. వ్యవసాయరంగంలో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని నిరూపించాలన్నది నా ప్రయత్నం.

### అంకుర సంస్థ ఏర్పాటుచేస్తా

**పాడి సంహిత (2022–24)**



వ్యవసాయ కుటుంబానికి చెందిన అమ్మాయిని. మాది శ్రీకాకుళం. ఎంసెట్ తరవాత వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సుల్లో చేరే అవకాశమొస్తే నేను మొగ్గు చూపింది వ్యవసాయం వైపే. ఈ రంగమంటే అంత మక్కువ. డిగ్రీ తరవాత ఏం చేయాలని ఆలోచిస్తున్నప్పుడు నార్మ్‌లోని పీజీడీఎం-ఏబీఎం కోర్సు గురించి తెలిసింది. తీవ్రమైన పోటీ. అయినా పట్టుదలగా సాధించా. సంస్థ శాస్త్రవేత్తల నుంచి ప్రశంసలూ అందుకున్నా. కోర్సులో రెండేళ్లు ప్రథమస్థానంలో నిలవడం, బంగారు పతకాన్ని అందుకోవడం ఆనందాన్నిచ్చింది. అంకుర సంస్థను ఏర్పాటు చేసి, రైతులకు మేలు చేసే పరిశోధనలు, ఆవిష్కరణలు చేయాలి, వ్యవసాయ రంగంలో ఎంతోమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నది నా లక్ష్యం. నా ప్రయాణంలో అమ్మానాన్నల ప్రోత్సాహమెంతో!

– అకారపు మల్లేశం, హైదరాబాద్

## ఒళ్లంతా చెమటకాయలు!

ఎండలు పెరిగాయంటే నాకు ఒళ్లంతా చెమటకాయలు వచ్చేస్తాయి. పౌడర్లు రాద్దామంటే నాకు అలర్జీ. ఇంకా ఏ రకంగా వాటిని తగ్గించుకోవచ్చు? – ఓ సోదరి

చెమట గ్రంథులు మూసుకుపోవడం వల్ల చెమటకాయలు వస్తాయి. హ్యుమిడిటీ ఎక్కువగా ఉండే ప్రాంతాలవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. బిగుతైన దుస్తులు వేసుకోవడం, వ్యాయామం లేదా ఇతర చెమట ఎక్కువగా పట్టే పనులు చేసి వెంటనే స్నానం చేయకపోవడం వంటివీ ఇవి రావడానికి [illegible]

డియర్ వసుంధర

కెరియర్, కుటుంబం రెంటినీ సమన్వయం చేసుకోలేకపోతున్నాననే అపరాధభావన మొదట్లో ఉండేది. కెరియర్‌కు ప్రాధాన్యమిచ్చి తల్లికావడాన్ని ఆలస్యం చేయడం నేను చేసిన మరో పొరపాటు. ఈ అనుభవా...

## ఆ...

మంచి ఆ...
జాబితానే...
ఎంచుకోవ...
పరీక్షల్ని...
షనిస్ట్ రుజు...
ఆ ఆహారం...
న్నారు. ఆమె...

1. భాషా ప...

తీసుకునే...
స్థానిక పేరు...
మంచిదట. ...
మార్పులు చో...
టున్న కాలంలో...
స్తున్నాం. ...
ఆహారం...
హి...

ప్రాంతీ...
అది కాల...
రంలో చేరి ఉ...
కాలు సరైన మో...
తినాల్సిన సీజన్లో...
అలాంటి వాటిని...
అంటున్నారు రుజు...


## అవే... భవిష్య...

కాగ్నిటివ్ సామర్థ్యం, ప్రవర్తన...
వంటివి మనం ఎదగడానికి ఎ...
సాయపడతాయి. అయితే, వాటి...
యించే దశ బాల్యమేనట. ఈ...
యంలో పిల్లలు ఎదుర్కొనే కఠి...
పరిస్థితులు, చేదు అనుభవాల...
ణంగా పెద్దయ్యాక వాళ్లలో కాగ్ని...
సామర్థ్యాలు దెబ్బతినే ప్రమాదమ...
'మాస్ జనరల్ బ్రిగమ్' సంస్థ ప...
కులు చెబుతున్నారు. అడాల సెం...
బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్...
భాగంగా... 9వేల మంది పిల్లల...

# नार्म के पीजीडीएम कृषि व्यवसाय प्रबंधन का दीक्षांत समारोह संपन्न






नार्म के पीजीडीएम कृषि व्यवसाय प्रबंधन के दीक्षांत समारोह का दृश्य।

**हैदराबाद, 26 अप्रैल-(मिलाप ब्यूरो)** राष्ट्रीय कृषि अनुसंधान प्रबंधन अकादमी (नार्म) द्वारा आज प्रबंधन में स्नातकोत्तर डिप्लोमा (कृषि व्यवसाय प्रबंधन) (पीजीडीएम-एबीएम) का 5वां दीक्षांत समारोह आयोजित किया गया।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, दीक्षांत समारोह में मुख्य अतिथि पूर्व सचिव, डीएआरई और महानिदेशक, आईसीएआर व कृषि विज्ञान उन्नति ट्रस्ट, नई दिल्ली के अध्यक्ष डॉ. आर.एस. परोदा (पद्म भूषण पुरस्कार विजेता) ने भाग लिया। उन्होंने अपने संबोधन में मजबूत संस्थान और कुशल मानव संसाधन प्रगति के लिए महत्वपूर्ण आधार, स्नातकों को नौकरी चाहने वालों के बजाय अपने आप में उद्यमी बनने के लिए प्रोत्साहित करने, ग्रामीण समृद्धि के लिए प्रमुख रणनीतियों के रूप में किसानों की आय में सुधार और ऊर्ध्वाधर उत्पादन को बढ़ावा देने पर जोर, युवाओं को रोजगार के अवसरों से परे अपनी सोच को व्यापक बनाएं तथा खाद्य सुरक्षा, पोषण और पर्यावरणीय स्थिरता पर भी ध्यान केंद्रित करने और स्थानीय प्रयासों को वैश्विक चुनौतियों और अवसरों के साथ जोड़ते हुए वैश्विक रूप से सोचें और स्थानीय रूप से कार्य करने का आह्वान किया।

दीक्षांत समारोह में डीएआरई और महानिदेशक, आईसीएआर, नई दिल्ली के सचिव डॉ. मांगीलाल जाट ने बताया कि युवा, महिला, गरीब और किसान 2047 तक विकसित भारत को साकार करने के लिए चार प्रमुख स्तंभ हैं। साथ ही विकसित भारत के निर्माण में कृषि की प्रमुख भूमिका और देश में राष्ट्रीय कृषि अनुसंधान, शिक्षा, विस्तार प्रणाली में इस दृष्टिकोण को प्राप्त करने की दिशा में आईसीएआर-एनएआरएम के महत्वपूर्ण योगदान पर प्रकाश डालते हुए कौशल विकास के महत्व पर जोर दिया गया। कार्यक्रम में आईसीएआर-एनएआरएम के डीडीजी (शिक्षा) और निदेशक डॉ. आर. सी. अग्रवाल ने स्नातकों की बदलती वैश्विक प्रवृत्तियों के साथ तालमेल बिठाते हुए पारंपरिक कृषि पद्धतियों को पोषित करने में महत्वपूर्ण भूमिका की बात कही और 3जी का मार्गदर्शक सिद्धांत ज्ञान प्राप्त करने, व्यावसायिकता बढ़ाने और समाज को वापस देने पर जोर देता है।

दीक्षांत समारोह में मुख्य अतिथि मेसर्स गोदरेज एग्रोवेट लिमिटेड, मुंबई के सीईओ (फसल संरक्षण व्यवसाय) एन.के. राजावेलु ने छात्रों की सफलता के लिए तीन मार्गदर्शक सिद्धांत : जिसमें जिज्ञासु और निरंतर सीखने के लिए प्रतिबद्धता, अपने मूल्यों और समुदाय से जुड़े रहने, दीर्घकालिक सोच और भविष्य के लिए एक दृष्टि के साथ काम करने की बात कही। साथ ही छात्रों को सलाह दी कि वे अपने पेशेवर सफर में ज्ञान, साहस और करुणा के बीज बोकर स्थायी प्रभाव वाले दीर्घकालिक लक्ष्यों के साथ काम करें। कार्यक्रम में मुख्य अतिथि पीजेटीएयू, हैदराबाद के कुलपति डॉ. ए. जनैया ने बताया कि देश में कृषि व्यवसाय की बहुत अधिक संभावना है क्योंकि लगभग एक-चौथाई कृषि उत्पादन बर्बाद हो जाता है। उन्होंने बताया कि कृषि व्यवसाय प्रबंधन में स्नातक इस अंतर को पाटने और मूल्य श्रृंखला को मजबूत करने में महत्वपूर्ण भूमिका निभाते हैं। और वैश्विक खाद्य सुरक्षा और स्थिरता में भारतीय कृषि के योगदान को प्रदर्शित करने की आवश्यकता है। समारोह में स्वर्ण पदक विजेता- बैच स्वर्ण पदक निदेशक पदक मे पीजीडीएम-एबीएम 2021-23 के लिए अलाना राफी और उमंग कुमार श्याम को, पीजीडीएम-एबीएम 2022-24 का संहिता पाधी व विनय कुमार को और पीजीडीएम-एबीएम 2023-25 श्रीराम सुप्रिया व मोनीश गौड़ा टी.पी. को दिया गया। साथ ही निदेशक द्वारा 2021, 2022 और 2023 बैच के सभी उत्तीर्ण 176 छात्रों को डिग्री प्रदान की गयी, जिनमें से 144 व्यक्तिगत रूप से मौजूद रहे और 32 अनुपस्थित थे। इससे पूर्व नार्म के जेडी डॉ. गोपाल लाल ने सभी का स्वागत किया। कार्यक्रम में डॉ. तव्वा श्रीनिवास ने धन्यवाद ज्ञापित किया। समारोह में अकादमिक समन्वयक डॉ. शिवरामने, संजीव कुमार, फिरोज एस.एम. और प्लेसमेंट अधिकारी डॉ. गणेश कुमार ने भाग लिया। समारोह में नार्म के लगभग 400 संकाय, स्टाफ सदस्य, छात्रों के अभिभावक, अकादमी के परियोजना एवं संविदा कर्मचारी उपस्थित थे।

ఈనాడు

# సంస్కరణలు, ఆవిష్కరణలతో సాగు సుసంపన్నం

- శాస్త్రవేత్తలు, పట్టభద్రులు క్షేత్రస్థాయికి వెళ్లాలి
- నార్మ్ స్నాతకోత్సవంలో 'పద్మభూషణ్' గ్రహీత ఆర్ఎస్ పరోడా

ఈనాడు, హైదరాబాద్: సంప్రదాయ విధానాల్లో సంస్కరణలు, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని సుసంపన్నం చేయాలని పద్మభూషణ్ పురస్కార గ్రహీత, వ్యవసాయ శాస్త్రాల అభివృద్ధి ట్రస్టు(టాస్) ఛైర్మన్ ఆర్ఎస్ పరోడా పేర్కొన్నారు. పంట ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించి.. వినియోగదారులకు చేరేదాకా రైతులే సంపూర్ణ లబ్ధి పొందాలన్నారు. వ్యవసాయ పట్టభద్రులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలని సూచించారు. శనివారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ(నార్మ్)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) ఐదో స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతోపాటు పట్టభద్రులు క్షేత్రస్థాయిలో రైతుల చెంతకు వెళ్లి వారిని జాగృతం చేయాలి. వారు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడాలి. సబ్సిడీలు, రుణమాఫీలను రైతులు ఆశించడం లేదు. తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నారు" అని పరోడా అన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్, వ్యవసాయ విద్యాపరిశోధన శాఖ(డేర్) కార్యదర్శి మంగీలాల్ జాట్, నార్మ్ డైరెక్టర్ జనరల్ ఆర్‌సీ అగర్వాల్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్య మాట్లాడారు.



స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న పరోడా. చిత్రంలో రాజవేలు, ఆర్‌సీ అగర్వాల్, మంగీలాల్ జాట్, అల్దాస్ జానయ్య తదితరులు

### పతకాల ప్రదానం

పీజీ డిప్లొమా కోర్సులో 2021-23, 2022-24, 2023-25 సంవత్సరాలకు వరసగా అలన రఫీ, పాడి సంహిత, సీరం సుప్రియలకు బంగారు పతకాలను, ఉమంగ్‌కుమార్ శ్యామ్, వినయ్‌కుమార్, మోనిష్‌గౌడలకు డైరెక్టర్ పతకాలను పరోడా తదితరులు ప్రదానం చేశారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ సీఈవో రాజవేలు, నార్మ్ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

✦ వ్యవసాయ వర్సిటీని మంగీలాల్ జాట్ శనివారం సందర్శించారు. తెలంగాణకు అఖిల భారత వ్యవసాయ సమన్వయ పరిశోధన ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయనను వీసీ అల్దాస్ జానయ్య కోరారు.

## 14వ సారీ వంద శాతం ప్రాంగణ నియామకాలు

పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులో వరుసగా 14వ బ్యాచ్‌లోనూ 'నార్మ్' వంద శాతం ప్రాంగణ నియామకాలు సాధించింది. రెండేళ్ల ఈ కోర్సును సంస్థ 2009-10 నుంచి నిర్వహిస్తోంది. 14వ బ్యాచ్ (2023-25)లో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని పొట్ల నవ్య రూ.16.40 లక్షల వార్షిక ప్యాకేజీతో హైదరాబాద్‌లోని ఫెడరల్ బ్యాంక్‌లో ఉద్యోగం పొందడం విశేషం. దేశంలో వ్యవసాయ అనుబంధ కోర్సులకు సంబంధించి ఇదే అత్యధిక ప్యాకేజీ. మొత్తం 65 మంది కోర్సు పూర్తి చేయగా.. అందరికీ ఉద్యోగాలు లభించాయి. సగటున రూ.10.7 లక్షల వార్షిక ప్యాకేజీ లభించింది.

### వ్యవసాయ రంగంలోనూ అద్భుత అవకాశాలు: పొట్ల నవ్య



వ్యవసాయ రంగంలోనూ అద్భుత ఉద్యోగావకాశాలుంటాయని నా ఎంపిక ద్వారా రుజువైంది. రెండేళ్ల కోర్సులో సాగు రంగంపై అధ్యయనం, పరిశోధనలతో సంపూర్ణ అవగాహన కలిగింది. ఉద్యోగంలో చేరాక కొంతకాలం అనంతరం సొంతంగా వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి.. పెద్దఎత్తున మహిళలకు ఉపాధి కల్పిస్తాను.

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
శుభోదయ
తెలుగు దినపత్రిక

# ఘనంగా అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవం వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్26 (నేటి శుభోదయ): రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థ పీజీడీఎం-అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల 5వ పట్టభద్రుల దీక్షోత్సవం ఏప్రిల్ 26, 2025న అకాడమీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది.

## అతిథుల ప్రసంగాల ముఖ్యాంశాలు:

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన డా. ఆర్.ఎస్. పరోడా (పద్మభూషణ అవార్డు గ్రహీత, మాజీ కార్యదర్శి, డేర్ మరియు డైరెక్టర్ జనరల్, ఐసీఆర్ ), వ్యవసాయ రంగ పురోగతికి బలమైన సంస్థలు మరియు నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత




కీలకమని అన్నారు. పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం వేసే వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ అభివృద్ధికి రైతుల ఆదాయాన్ని పెంచడం మరియు వర్టికల్ ప్రొడక్షన్‌కి ప్రోత్సాహం ఇవ్వడం కీలకమని చెప్పారు. యువత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా, ఆహార భద్రత, పోషణ, మరియు పర్యావరణ స్థిరత్వంపై దృష్టి పెట్టాలని సూచించారు. "గ్లోబల్‌గా ఆలోచించండి, లోకల్‌గా పనిచేయండి" అనే నినాదాన్ని జీవన మార్గంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. డా. మంగీ లాల్ జాట్, సెక్రటరీ (డేర్ ) మరియు డైరెక్టర్ జనరల్ (ఐసీఆర్ ), యువత, మహిళలు, పేదలు మరియు రైతులు అనే నాలుగు ప్రధాన స్తంభాల ఆధారంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. నైపుణ్యాభివృద్ధిలో ICAR-NAARM పాత్రను ఆయన ప్రశంసించారు. రైతులను నేరుగా మార్కెట్‌లకు అనుసంధానించడం, వ్యాపార దృష్టితో రైతులను శక్తివంతం చేయడం అవసరమని అన్నారు. డా. ఆర్.సి. అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్





(ఎడ్యుకేషన్) మరియు డైరెక్టర్ , ఐసీఆర్ - నార్మ్ భారత వ్యవసాయ రంగానికి మార్గదర్శకులా నిలిచిందని వివరించారు. "3జి" సూత్రం ఎ జ్ఞానం సంపాదించటం, వృత్తి పరమైన అభివృద్ధి సాధించటం, సమాజానికి తిరిగి ఇవ్వడం ఎ అనే మార్గదర్శకాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. నార్మ్ పూర్వ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, మహిళా నాయకులుగా ఎదగాలని సూచించారు. గౌరవ అతిథి శ్రీ ఎన్.కె.




రాజవేలు, సీఈఓ -క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్, ముంబయి, విద్యార్థులు గ్రామీణ భారత వాస్తవాలను గుర్తించి, రైతుల నమ్మకాన్ని పొందేలా పనిచేయాలని సూచించారు. విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన ఆచరణీయ సూత్రాలను వివరించారు: నిరంతర విద్యపై ఆసక్తి ఉండటం, విలువలపై నిలకడగా ఉండటం మరియు సమాజంతో అనుబంధాన్ని కొనసాగించడం, అలాగే దీర్ఘకాల దృష్టితో పని చేయడం. విద్యార్థులు తమ జీవితాల్లో జ్ఞానం, ధైర్యం, సానుభూతిని నాటాలని ఆయన ఆకాంక్షించారు. డా. ఎ. జనయ్య,



వైస్ చాన్సలర్, పీజేటావు , హైదరాబాద్, వ్యవసాయ ఉత్పత్తుల్లో సుమారు ఒక నాల్గవ వంతు వృథా అవుతోందని, దీనికి కారణం బలమైన అగ్రి-బిజినెస్ విలువ శ్రేణి లేకపోవడమేనని తెలిపారు. ఇలాంటి లోపాలను పూరించేందుకు అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భారత వ్యవసాయం ప్రపంచ స్థాయిలో ఉన్నదనేదాన్ని చాటిచెప్పే బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2021, 2022, 2023 బ్యాచ్‌లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయబడింది. ఇందులో 144 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా మరియు 32 మంది విద్యార్థులు హాజరుకాకుండా పట్టాలు




స్వీకరించారు. స్వాగతభాషణం డా. గోపాల్ లాల్, జాయింట్ డైరెక్టర్ అందించగా, డా. తవ్వ శ్రీనివాస్ గారు కృతజ్ఞతలు తెలిపారు. అకడమీలోని అకడమిక్ కోఆర్డినేటర్లు డా. శివరామనే, డా. సంజీవ్ కుమార్, డా. ఫిరోజ్ ఎస్.ఎం, మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. గణేశ్ కుమార్ గార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది మరియు ప్రాజెక్ట్ ఉద్యోగులు ఈ వేడుకలో హాజరయ్యారు.

వివిధ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు డైరెక్టర్ మెడల్స్ అందజేయబడ్డాయి


బ్యాచ్ గోల్డ్ మెడల్ విజేతడైరెక్టర్ మెడల్ విజేత పీజీడమ్ ఎబిఎం 2021-23 మిస్ అలానా రఫీ (PGDM-ABM-2103)మిస్టర్ ఉమంగ్ కుమార్ శ్యామ్ (PGDM-ABM-2157) PGDM-ABM 2022-24మిస్ సమ్మిత పద్ది (PGDM-ABM-22140) మిస్టర్ వినయ్ కుమార్ (PGDM-ABM-22157) PGDM-ABM 2023-25మిస్ సీరమ్ సుప్రియా (PGDM-ABM-23143)మిస్టర్ మోనిష్ గౌడా టీ పి (PGDM-ABM-23129)

# అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవం

(నమస్తే వార్త ప్రతినిధి రాజేంద్రగల్లో ఏప్రిల్ 26):జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థలో అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల 5వ పట్టభద్రుల దీక్షోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. అకాడమీ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. ఆర్.ఎస్. పరోడా మాట్లాడుతూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి బలమైన సంస్థలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ముఖ్యమని అన్నారు. పట్టభద్రులు కేవలం ఉద్యోగాల కోసం చూడకుండా స్వయం ఉపాధిని ప్రోత్సహించే వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. గ్రామీణాభివృద్ధికి రైతుల ఆదాయం పెంచడం, వర్టికల్ ప్రొడక్షన్‌ను ప్రోత్సహించడం చాలా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువత ఆహార భద్రత, పోషణ, పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. "గ్లోబల్‌గా ఆలోచించండి, లోకల్‌గా పనిచేయండి" అనే సూత్రాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.




డా. మంగీ లాల్ జాట్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి యువత, మహిళలు, పేదలు, రైతులు అనే నాలుగు స్తంభాలు కీలకమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధిలో %×జూా=-చీూా=వీ% చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రైతులను నేరుగా మార్కెట్‌లకు అనుసంధానం చేయడం ద్వారా వారిని వ్యాపారవేత్తలుగా శక్తివంతం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. భారత వ్యవసాయ రంగానికి మార్గదర్శకంగా నిలుస్తోందని డా. ఆర్.సి. అగర్వాల్ అన్నారు. సూత్రం (జ్ఞానం సంపాదించడం, వృత్తిపరమైన అభివృద్ధి సాధించడం, సమాజానికి తిరిగి ఇవ్వడం) ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తోందని ఆయన వివరించారు. పూర్వ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, మహిళా నాయకులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గౌరవ అతిథి శ్రీ ఎస్.కె. రాజవేలు విద్యార్థులు గ్రామీణ భారత వాస్తవాలను తెలుసుకొని రైతుల నమ్మకాన్ని చూరగొనాలని సూచించారు. విజయం సాధించడానికి నిరంతర విద్య, విలువలపై నిలకడ, సమాజంతో అనుబంధం కలిగి ఉండటం వంటి మూడు సూత్రాలను ఆయన వివరించారు. విద్యార్థులు జ్ఞానం, ధైర్యం, సానుభూతిని తమ జీవితాల్లో నింపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. డా. ఎ. జనయ్య మాట్లాడుతూ, బలమైన అగ్రి-బిజినెస్ విలువ శ్రేణి లేకపోవడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల్లో దాదాపు 25 శాతం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్దడంలో అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ పట్టభద్రుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. భారత వ్యవసాయం ప్రపంచ స్థాయిలో ఉందని నిరూపించే బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2021, 2022, 2023 బ్యాచ్‌లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. వివిధ బ్యాచ్‌లకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, డైరెక్టర్ మెడల్స్‌ను అతిథులు అందజేశారు. కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.






నమస్తే వార్త
మా కలం - మీ ఆయుధం

దిశ
towards truth



# వ్యవసాయ రంగ పురోగతికి.. మానవ వనరులే కీలకం




స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న డీఏఆర్ఈ మాజీ కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ఎస్ పరోడా

- డీఏఆర్ఈ మాజీ కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ ఆర్ఎస్ పరోడా
- రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్-నార్మ్‌లో పీజీడీఎం - అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవం

**దిశ, శంషాబాద్ :** వ్యవసాయ రంగ పురోగతికి బలమైన సంస్థలు, నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని డీఏఆర్ఈ మాజీ కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ఎస్ పరోడా అన్నారు. రంగారెడ్డి రాజేంద్రనగర్ లోని ఐసీఏఆర్– నార్మ్‌లో పీజీడీఎం – అగ్రి–బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవం ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఏఆర్ఈ మాజీ కార్యదర్శి, ఐసిఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్ఎస్ పరోడా, పీజేటీఏయూ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నార్మ్ డైరెక్టర్ జనరల్ ఆర్సీ అగర్వాల్ హాజరయ్యారు. అనంతరం ఐసీఏఆర్– నార్మ్‌లో పీజీ డిప్లమా కోర్సుల్లో ఉత్తీర్ణులైన 2021, 2022, 2023 బ్యాచులకు చెందిన 176మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, ముగ్గురు వి ద్యార్థులకు డైరెక్టర్ మెడల్ అందించారు. అనంతరం మాట్లాడుతూ పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే గాక, స్వయం ఉపాధికి మార్గం వేసే వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. గ్రామీణాభివృద్ధికి రైతుల ఆదాయాన్ని పెంచడం, వర్టికల్ ప్రొడక్షన్‌కి ప్రోత్సాహం ఇవ్వడం కీలకమని చెప్పారు. యువత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమి తం గాకుండా, ఆహార భద్రత, పోషణ, పర్యావరణ స్థిరత్వంపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్లోబల్‌గా ఆలోచించండి, లోకల్‌గా పనిచేయండి అనే నినాదా న్ని జీవన మార్గంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఐసీఏఆర్– నార్మ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్‌సీ అగర్వాల్ మాట్లాడుతూ ఐసిఏఆర్– నార్మ్ భారత వ్యవసాయ రంగానికి మార్గదర్శిలా నిలిచిందని వివరించారు. 'త్రీజీ' సూత్రం జ్ఞానం సంపాదించడం, వృత్తి పరమైన అభివృద్ధి సాధించడం, సమాజానికి తిరిగి ఇవ్వడం అనే మార్గదర్శకాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. నార్మ్ పూర్వ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, మహిళా నాయకులుగా ఎదగాలని సూచించారు. పీజేటీఏయూ వైస్ ఛాన్సులర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల్లో సుమారు నాల్గో వంతు వృథా అవుతోందని, దీనికి కారణం బలమైన అగ్రి–బిజినెస్ విలువ శ్రేణి లేకపోవడమేనని తెలిపారు. ఇలాంటి లోపాలను పూరించేందుకు అగ్రి–బిజినెస్ మేనేజ్ మెంట్ పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భారత వ్యవసాయం ప్రపంచ స్థాయిలో ఉన్నదని చాటిచెప్పే బాధ్యత నేటి యువతపై ఉందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో గోపాల్‌లాల్, నార్మ్ జాయిం ట్ డైరెక్టర్ గోపాల్, తవ్వ శ్రీనివాస్ అకాడమీలోని అకడమిక్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, శివరామనే, సంజీవ్ కుమార్, ఫిరోజ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గణేశ్ కుమార్, దాదాపు 400మంది విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

సాక్షి

# ఆహార భద్రత, రైతుల ఆదాయ వృద్ధిపై దృష్టి సారించాలి

**'నారమ్స్'లో ఘనంగా పీజీడీఎం, ఏబీఎం స్నాతకోత్సవం**

**ఏజీవర్సిటీ:** జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నారమ్స్)లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ (పీజీడీఎ) అగ్రి బిజినెస్ (ఎబీఎం) 5వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా (పద్మభూషణ్ అవార్డు గ్రహీత) ఐసీఏఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.ఎస్.పరోడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. యువత కేవలం ఉద్యోగ అవకాశాల పైనే దృష్టి పెట్టకుండా ఆహార భద్రత, గ్రామీణ రైతుల ఆదాయం పెంచడం, పర్యావరణ స్థిరత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా 2021, 2022, 2023వ బ్యాచ్‌లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. నారమ్స్ డైరెక్టర్ గోపాల్ లాల్, పీజేటీఏయూ వీసీ అల్దాస్ జానయ్య, ఎన్.కె.రాజవేలు, ఆర్‌సీ అగర్వాల్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




పట్టాలను ప్రదానం చేస్తున్న అతిథులు



పట్టాలు అందుకున్న ఆనందంలో విద్యార్థులు

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక
www.suryarekha.com
27 Apr 2025 - Page 11

# అగ్రి-బిజినెస్ మేనేజ్ మెంట్ ఐదవ స్నాతకోత్సవం










**పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా..స్వయం ఉపాధికి మార్గం వేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలి**

**ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్,డేర్ మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ పరోడా**

**రాజేంద్రనగర్,ఏప్రిల్26(సూర్యరేఖ)**జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థలో పీజీడీ ఎం-అగ్రి-బిజినెస్ మేనేజ్ మెంట్ విద్యార్థుల ఐదవ పట్టభద్రుల దీక్షోత్సవం అకాడమీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్,డేర్ మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ పరోడా మాట్లాడుతూ..వ్యవసాయ రంగ పురోగతికి బలమైన సంస్థలు,నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని అన్నారు. పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా స్వయం ఉపాధికి మార్గం వేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ అభివృద్ధికి రైతుల ఆదాయాన్ని పెంచడం,వర్టికల్ ప్రొడక్షనికి ప్రోత్సాహం ఇవ్వడం కీలకమని చెప్పారు. యువత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా ఆహార భద్రత, పోషణ,పర్యావరణ స్థిరత్వంపై దృష్టి పెట్టాలని సూచించారు. "గ్లోబల్గా ఆలోచించండి, లోకల్గా పనిచేయండి" అనే నినాదాన్ని జీవన మార్గంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగీ లాల్,డాక్టర్ ఆర్.సి అగర్వాల్ ఎస్.కె.రాజవేలు వ్యవసాయ వర్సిటీ వీసీ డాక్టర్ ఏ.జానయ్య,డాక్టర్ గోపాల్ లాల్,డాక్టర్ తవ్వ శ్రీనివాస్,అకాడమిక్ కోఆర్డినేటర్లు డాక్టర్ శివరామనే,డాక్టర్ సంజీవ్ కుమార్,డాక్టర్ ఫిరోజ్ ఎస్.ఎం,ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ గణేష్ కుమార్ దాదాపు 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులు అకాడమీ సిబ్బంది ప్రాజెక్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

www.prabhathaudayam.com
27 Apr 2025 - Page 2




# బంగారు పతకాలు సాదించిన విద్యార్థులు

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో నిర్వహిస్తున్న అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ డిగ్రీ కోర్సులో అలానా రఫీ, ఉమంగ్ కుమార్ శ్యామ్, సమితి పది, వినయ్కుమార్, సీరమ్ సుప్రీయ, మోనిష్ గౌడ టీపీ లు బంగారు పతకాలు సాదించారు.

ABN ఆంధ్రజ్యోతి

# వ్యవసాయ పురోభివృద్ధికి సంస్థలు, మానవవనరులు కీలకం




ప్రసంగిస్తున్న పరోడా

- ఐసీఏఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పరోడా
- నార్మ్‌లో అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ స్నాతకోత్సవం
- 176 మందికి పట్టాల ప్రదానం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగ పురోభివృద్ధికి బలమైన సంస్థలు, నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) పూర్వ డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ డాక్టర్ ఆర్ ఎస్ పరోడా అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయ పట్టభద్రులు ఉద్యోగాల కోసమే కాకుండా స్వయం ఉపాధికి మార్గం వేసే వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథి ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీ లాల్ జాట్ మాట్లాడుతూ, యువత, మహిళలు, పేదలు, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. తద్వారా వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. నార్మ్ ఇన్‌చార్జి డైరెక్టర్, ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విద్య) డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్ ప్రసంగించారు. అనంతరం 2021, 2022, 2023 బ్యాచ్‌లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.

## ఈ విద్యార్థులు 'బంగారం'



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో నిర్వహిస్తున్న అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ డిగ్రీ కోర్సులో పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలానా రఫీ, ఉమంగ్ కుమార్ శ్యామ్, సమ్మిితి పద్ది, వినయ్‌కుమార్, సీరమ్ సుప్రీయ, మోనిష్ గౌడ టీపీలకు బంగారు పతకాలు ప్రదానం చేశారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

OFF చెప్పినట్లుగా కులాల మధ్య వేసవి సెలవుల తర్వాత చేపడతామని ప్రకటించింది. | పైవిధంగా తీర్పు చెప్పింది. ON

# పట్టభద్రులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- రైతుల ఆదాయ పెంపునకు కృషి చేయాలి : పద్మభూషణ్ అవార్డు గ్రహీత డా.ఆర్‌ఎస్.పరోడా
- ఘనంగా నార్మ ఐదో స్నాతకోత్సవం



**నవతెలంగాణ-రాజేంద్రనగర్**

పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా స్వయం ఉపాధి మార్గం వైపు అడుగులు వేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డా.ఆర్‌ఎస్.పరోడా సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో ఐదో స్నాతకోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరోడా ప్రసంగించారు. విద్యార్థుల పరిశోధనలు రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. పట్టభద్రులైన విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా స్వయంగా పరిశ్రమలను స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించాలని సూచించారు. వ్యవసాయరంగ పురోగతికి బలమైన సంస్థలు, నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని తెలిపారు. గ్రామీణ అభివృద్ధికి రైతుల ఆదాయాన్ని పెంచడం, వర్టికల్ ప్రొడక్షన్‌కి ప్రోత్సాహం ఇవ్వడం కీలకమని చెప్పారు. 'గ్లోబల్‌గా ఆలోచించండి, లోకల్‌గా పనిచేయండి' అనే నినాదాన్ని జీవన మార్గంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని చెప్పారు. డీఏఆర్‌ఈ సెక్రెటరీ డా. మంగీలాల్ జాట్ మాట్లాడుతూ.. యువత, మహిళలు, పేదలు, రైతులు అనే నాలుగు ప్రధాన స్తంభాల ఆధారంగా వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించొచ్చుని తెలిపారు. నైపుణ్యాభివృద్ధిలో ఐసీఏఆర్, నార్మ పాత్రను ప్రశంసించారు. రైతులను నేరుగా మార్కెట్‌లకు అనుసంధానించడం, వ్యాపార దృష్టితో వారిని శక్తివంతం చేయడం అవసరమని అన్నారు. అనంతరం మిస్ అలానా రఫీ, మిస్టర్ ఉమంగ్ కుమార్, మిస్ సస్మిత పర్ది, మిస్టర్ వినయ్‌కుమార్, మిస్ సీరమ్ సుప్రియా, మిస్టర్ మోనిష్ గౌడా, టీపీలకు గోల్డ్ మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి జానయ్య, డా.ఆర్.సి.అగర్వాల్, ఎన్.కె. రాజవేలు, డా. గోపాల్ లాల్, డా.తవ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 5th Convocation Ceremony of NAARM's PGDM-ABM

The Academy is going to conduct 5th Convocation Ceremony of Post Graduate Diploma in Management (Agri - Business Management) (PGDM-ABM) on April 26, 2025 at 10am at NAARM auditorium. The Chief Guest of the ceremony is Padma Bhushan Awardee Dr R.S. Paroda who is Former Secretary,DAREandDG, ICAR, and Chairman,TrustforAdvancementofAgriculturalSciences,NewDelhi. Dr A Janaiah, Vice Chancellor, PJTAU, Hyderabad, Mr. N K Rajavelu, CEO-Crop Protection Business, M/s Godrej Agrovet Limited and DrMangi Lal Jat, Secretary DARE and DG, ICAR will be the Guests of Honor during the ceremony. Around 176 students from the 2021, 2022, and 2023 batches are set to be conferred with their degrees.The PGDM-ABM programmeof ICAR-NAARM commenced in 2009 with approval from All India Council for Technical Education (AICTE). The programme obtained accreditation from the National Board of Accreditation (NBA) in 2016 and recognition from the Association of Indian Universities (AIU) in 2023.

The minimum qualification for admission to the PGDM-ABM is a four-year bachelor's degree from any Agricultural University or Institution in any discipline related to Agriculture and allied sciences recognized by ICAR. The students are admitted into the programme based on their scores obtained in CAT/ CMAT examination of the current year, short essay writing, group discussion, personal interview, academic record and work experience. The course is a full-time two-year residential programme with six trimesters.So far, 14 batches have been completed successfully, wherein 453 students have passed out. Intake of students is around 60 per batch, and the programme attracted students from 26 agricultural universities across 21 states which fostered a vibrant learning environment wherein students gain exposure to various agricultural practices and perspectives.

Since its inception,around 629 PGDM-ABM graduatesgota remarkable 100% placement in 100 leading agribusiness companies with lucrative salary packages. The average salary package witnessed an annual growth of 7% reaching to current figure of Rs.10.7 lakhs per annumfor the latest passed out batch.The PGDM-ABM programme takes pride in its alumni who ventured into entrepreneurship, leaving secure corporate jobs to pursue their own agribusiness ventures. Four such alumni, including a woman entrepreneur, have successfully established businesses across diverse segments of the agribusiness sector.

During 2024, the PGDM-ABM students brought laurels to the Academy by winning Gold Winner medals -11;1st Runner up – 3; and 2nd Runner up – 4 in the various B-Schools' competitions. Similarly, during 2025 the students won Winner medals -7; 1st Runner up – 10; and 2nd Runner up – 4 which is testament to the consistent pursuit of excellence, the rigorous academic environment, and the strong culture of mentorship and teamwork fostered at the Academy.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక
www.prabhathaudayam.com
27 Apr 2025 - Page 3

# వ్యవసాయ రంగ పురోభివృద్ధికి బలమైన సంస్థలు, మానవ వనరులు అవసరం : డాక్టర్ ఆర్ఎస్ పరోడా


## నార్మ్ లో జరిగిన అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ ఐదవ స్నాతకోత్సవంలో 176 మందికి పట్టాల ప్రధానం




పట్టాలు పొందిన సంతోషంలో విద్యార్థులు..




గోల్డ్ మెడల్‌లు పొందిన విద్యార్థులు




మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ ఎస్ పరోడా

బుద్వేల్, ఏప్రిల్26(ప్రభాత ఉదయం): వ్యవసాయ రంగ పురోభివృద్ధికి బలమైన సంస్థలు, నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) పూర్వ డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ డాక్టర్ ఆర్ ఎస్ పరోడా అన్నారు. రాజేం ద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ మేనేజ్మెంట్ (నార్మ్) లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ 5వ స్నాతకోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, శాస్త్రవేత్తలనుద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ పట్టభద్రులు ఉద్యోగాల కోసమే కాకుండ స్వయం ఉపాధికి మార్గం చేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణాభివృద్ధికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వర్టికల్ ప్రొడక్షన్ కు ప్రోత్సాహం ఇవ్వడం కీలకమన్నారు. య వత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండ అహార భద్రత, పోషణ, పర్యావరణ స్థిరత్వం పై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అలోచనలు స్థిరత్వం పై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆలోచనలు చేయాలని, స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకుని పనులు చేయాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగి లాల్ జాట్ మాట్లాడుతూ, యువత, మహిళలు, పేదలు, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. తద్వార వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. నైపుణ్యాభివృద్ధిలో రాజేంద్రనగర్ లోని నార్మ్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రైతులను నేరుగా మార్కెట్లకు అనుసంధానించడం, వ్యాపార దృష్టితో రైతులను శక్తివంతం చేయడం అవసరమన్నారు. నార్మ్ ఇంచార్జి డైరెక్టర్, ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విద్య) డాక్టర్ ఆర్సీ అగర్వాల్ మాట్లాడుతూ, నార్మ్ భారత వ్యవసాయ రం గానికి మార్గదర్శకులుగా నిలిచిందన్నారు. శ్రీ జీ సూత్రం జ్ఞానం




పట్టాలు పొందిన విద్యార్థులు

సంపాదించడం, వృత్తి పరమైన అభివృద్ధి సాధించడం. సమాజానికి తిరిగి ఇవ్వడమనే మార్గదర్శకాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. నార్మ్ పూర్వ విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా, మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2021, 2022, 2023 బ్యాచ్ లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. వివిధ బ్యాచ్ లకు చెందిన ఆరుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్ లు అందజేశారు. కార్యక్రమంలో గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాఫ్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎస్.కే రాజవేలు, వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్. డాక్టర్ తవ్వ శ్రీనివాస్, డాక్టర్ శివరామనే. డాక్టర్ సం జీవ్ కుమార్, డాక్టర్ ఫిరోజ్ ఎస్.ఎం. డాక్టర్ గణేశ్ కుమార్ లు పాల్గొన్నారు.

# नार्म के पीजीडीएम-एबीएम का 5वाँ दीक्षांत समारोह आज

**हैदराबाद, 25 अप्रैल**
**(मिलाप ब्यूरो)**

भाकृअनुप-राष्ट्रीय कृषि अनुसंधान प्रबंध अकादमी (नार्म) राजेन्द्र नगर, हैदराबाद का 5वाँ दीक्षांत समारोह शनिवार, 26 अप्रैल को सुबह 10 बजे नार्म सभागार में आयोजित किया जाएगा।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, समारोह में मुख्य अतिथि के रूप में डीएआरई के पूर्व सचिव और आईसीएआर के महानिदेशक व कृषि विज्ञान उन्नति ट्रस्ट, नई दिल्ली के अध्यक्ष पद्म भूषण पुरस्कार विजेता डॉ. आर.एस. परोदा हिस्सा लेंगे। पीजेटीएयू, हैदराबाद के कुलपति डॉ. ए. जनैया, मेसर्स गोदरेज एग्रोवेट लिमिटेड के सीईओ (फसल संरक्षण व्यवसाय) एन.के. राजावेलु और डीएआरई के सचिव व आईसीएआर के महानिदेशक डॉ. मांगी लाल जाट विशेष अतिथि के रूप में उपस्थित होंगे। दीक्षांत समारोह में वर्ष 2021, 2022 और 2023 बैच के पोस्ट ग्रैजुएट डिप्लोमा इन मैनेजमेंट (कृषि-व्यवसाय प्रबंधन) (पीजीडीएम-एबीएम) के लगभग 176 छात्रों को डिग्री प्रदान की जाएगी।

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక
www.suryarekha.com
26 Apr 2025 - Page 9

# పీజీడీఎం-ఏబీఎం 5వ స్నాతకోత్సవ వేడుక..

**రాజేంద్రనగర్,ఏప్రిల్25(సూర్యరేఖ)**ఐసీఏఆర్-నార్మ్(జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ)లో ఈ నెల26వ తేదీన10 గంటలకు నార్మ్ ఆడిటోరియంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ (అగ్రి-బిజినెస్ మేనేజ్మెంట్)5వ స్నాతకోత్సవ వేడుకను నిర్వహించనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పద్మ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ఎస్ పరొడా హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయన గతంలో డేర్ కార్యదర్శిగా,ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్గా సేవలందించారు. ప్రస్తుతం న్యూఢిల్లీ లోని ట్రస్ట్ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ ఛైర్మన్గా ఉన్నారు. ఈ సందర్భంగా అతిథులుగా డాక్టర్ ఏ.జనయ్య ఎన్.కే.రాజవేలు,డాక్టర్ మంగిలాల్ జాట్ హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2021,2022,2023 బ్యాచ్లకు చెందిన సుమారు 176 మంది విద్యార్థులకు డిప్లొమాలు ప్రదానం చేయనున్నారు

ABN
ఆంధ్రజ్యోతి

# నేడు అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు 5వ స్నాతకోత్సవం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ మేనేజ్‌మెంట్(నార్మ్)లో శనివారం ఉదయం 10 గంటలకు పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సు 5వ స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు నార్మ్ ప్రజా సంబంధాల అధికారి గుత్తికొండ అనీజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఏఆర్ విశ్రాంత డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ డాక్టర్ ఆర్.ఎస్. పరోడా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ గోద్రెజ్ అగ్రోనెట్ లిమిటెడ్ సీఈఓ ఎస్కే రాజవేలు, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగిలాల్ జాట్ లు హాజరవుతారన్నారు. 2021, 2022, 2023 బ్యాచ్‌కు చెందిన 176మంది విద్యార్థులకు డిప్లొమాలు బహూకరించడం జరుగుతుందన్నారు.

